01ATP19F_01ATP19F.qxd 19-05-2023 PM 11:37 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 20 మే 2023 పేజీలు : 04

ప్రజాస్వామ్యమంటే జేసీ సోదరుల నిర్వచనం వేరు..!

- ప్రభుత్వ స్థలాలెక్కడున్నా పేదలకు పట్టాలిస్తున్న ప్రభుత్వం మాది
- ప్రజాసంక్షేమ యాత్రలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

బహిరంగసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి , సజ్జలదిన్నెలో ఎమ్మెల్యేకు గజమాలతో ఘనస్వాగతం

తాడిపత్రి, మే 19, ప్రభాతవార్త: ప్రజా స్వామ్యమంటే జేసీ సోదరుల నిర్వచనం వేరని, వారి దృష్టిలో ప్రజాస్వామ్యమంటే మట్కా నడపడం, పోలీసుల మీద దాడిచేయడం, పోలీసు స్టేషన్‌లకు తాళాలు వేయడం, వారి ఎదుట అధికారులు చేతులు కట్టుకొని నిల్చోవడమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విమర్శించారు. మూడవ విడత ప్రజా సంక్షేమయాత్రలో భాగంగా ఆయన 5వ రోజు కావేరి సముద్రం నుంచి సజ్జలదిన్నె మీదుగా ఆలూరు వరకు పాదయాత్ర చేశారు. తన ఆత్మీయుడు, సజ్జలదిన్నె వైసీపీ నాయకుడు సజ్జలదిన్నె రాజు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం ఏర్పాటు చేశారు. పెద్దఎత్తున తరలివచ్చిన జనం ఆయనకు గజమాలతో స్వాగతం పలికి హారతులిచ్చారు. ఈ సందర్భంగా సజ్జలదిన్నెలో ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న జేసీ సోదరుల పాలనలో ప్రజాస్వామ్యం ఏ విధంగా అపహాస్యమైందో అందరికీ తెలిసిందేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక సజ్జలదిన్నెలో 300 మంది నిరుపేదలకు పట్టాలిచ్చిన ఘనత తమదేనని, త్వరలోనే వారికి ఇళ్లు నిర్మిస్తామని, ఏడాదిలో 300 రోజులు పెన్నానది నీటితో కళకళలాడిన సందర్భం తమ ప్రభుత్వంలోనే జరిగిందని ఆయన అన్నారు. పెద్దారెడ్డి ఎమ్మెల్యే అయితే గ్రామాల్లో కక్షలు చెలరేగుతాయని దుష్ప్రచారం చేసిన మాజీ ఎమ్మెల్యే జేసీ యాడికి మండలం పెద్దపేటలో కక్షలు రేపడానికి ప్రయత్నించారని ఆరోపించారు. జగన్ స్టిక్కర్ మీద తన కొడుకు స్టిక్కర్‌ను తన అనుచరులతో అతికించి గొడవలకు ఆజ్యం పోసే ప్రయత్నం చేశాడని ఎమ్మెల్యే విమర్శించారు. ఎన్నికల కంటే ముందు గాని, ఎన్నికల తర్వాత గాని జేసీ సోదరులు ప్రజలను కలిసిన సందర్భాలు లేవని, మీరు ఓటేసినా వేయకపోయినా మేము గెలుస్తామని అహంకారంతో మాట్లాడేవారని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక పార్టీల కతీతంగా తెదేపా నాయకులకు కూడా సీఎం రిలీఫ్ పండ్ ఇవ్వడం జరిగిందని, సజ్జలదిన్నె ప్రజల ఘనస్వాగతాన్ని మరువలేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం పాదయాత్రతో ఆలూరు చేరుకున్నారు.

తనయుడు, ఆత్మీయుడు తోడుగా పెద్దారెడ్డి పాదయాత్ర

మనదేశం చిరుధాన్యాలకు పుట్టినిల్లు

- దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం మద్దతుధర

మెమొంటోలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తదితరులు , సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పుట్టపర్తిరూరల్, మే 19, ప్రభాతవార్త చిరుధాన్యాలకు మన దేశం పుట్టినిల్లని, అందులో మన రాష్ట్రం ఇంకా ప్రాముఖ్యత చెందినదని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి పట్టణంలోని సాయి అరామంలో డిఆర్‌డిఎ వైకెపి ఆధ్వర్యంలో అంతర్జాతీయ చిరుధాన్యాల మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డ్ ఛైర్‌పర్సన్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిరుధాన్యాల సాగులో మన జిల్లా ఎప్పుడు ముందంజలోఉందని, సజ్జలు, జొన్నలు,రాగులు, తదితర చిరుధాన్యాల పోషక విలువలు అధికంగా ఉన్నాయని, వాటిని వాడి మన తాతముత్తాతలు బలంగా ఉండేవాళ్ళన్నారు. పోషకవిలువలు గల ఆహారం తీసుకోవడం నేటి తరం తగ్గించారని, చిరుధాన్యాల సాగుకు పూర్వవైభవం తీసుకువచ్చేలా దేశంలో ఎక్కడా లేని విధంగామన రాష్ట్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించిందన్నారు. మనజిల్లా చిరుధాన్యాల సాగుకు ఎంతో అనువైన ప్రాంతమని, దీన్ని సద్వినియోగం చేసుకొని చిరుధాన్యాలను అధికంగా సాగు చేయాలన్నారు. మంచి పోషక విలువలు కలిగిన రాగిజావను విద్యార్థులకు అందించే కార్యక్రమం జరుగుతోందని, రాబోయే రోజుల్లో పిల్లలకు చిరుధాన్యాల గురించి తెలియజేసి ఆరోగ్యకర సమాజాన్ని తయారు చేయాలంటే ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను తిని ఇతరులకు తినిపించాలన్నారు. సివిల్ సప్లై ద్వారా బియ్యం వద్దన్న వారికి రాగులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాన్ని నిలబెట్టాలని, నెలకు ఒకసారైనా ఎదైన ఒక పాఠశాలను ఎంపిక చేసి చిరుధాన్యాలపై ఎగ్జిబిషన్ నిర్వహించాలని డిఆర్‌డిఎ పిడికి సూచించారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, రాగి,జొన్న, సద్ద తదితర చిరుధాన్యాలతో తయారు చేసిన వంటలను మర్చిపోతున్నారని, పోషక విలుకవలు లేక మనిషి శరీరం చచ్చుబడిపోతుందన్నారు. గతంలో తాతముత్తాతలు చిరుధాన్యాలు తిని ఆరోగ్యవంతమైన జీవనం గడిపేవారని, మనం తినే ఆహార లోపం వల్లే రోగాలు వస్తున్నాయని, చిరుధాన్యలు వాడితే డాక్టర్ అవసరం ఉండదన్నారు. జిల్లాలో 60 వేల ఎకరాల్లో చిరుధాన్యాలు సాగు చేస్తున్నారని, లక్ష ఎకరాల్లో సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చాక దేశంలో ఎక్కడా లేని విధంగా మద్దతుధర ఇచ్చారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చిరుధాన్యాల స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఆవుటాల రమణా రెడ్డిమాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మహిళలకు అన్ని కార్యక్రమాల్లో ప్రాధాన్యత ఇస్తున్నారని, అలాగే అంతర్జాతీయ చిరుధాన్యాల మహోత్సవం నిర్వహించడం అద్భుతమన్నారు. గ్రామ స్థాయిలోను ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాలు బాగుపడాలంటే చిరుధాన్యాల సాగు ఎంతో ముఖ్యమంత్రిరాగి,సజ్జ,కొర్ర, తదితర చిరుధాన్యాలను ఉపయోగించాలన్నారు. అంతకుమునుపు మిల్లెట్ కేక్‌ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు కట్ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ రెడ్డిరమణమ్మ సిరిదాన్యాల సాగుపై పాడిపాట ఆకట్టుకుంది. అనంతరం చిరుధాన్యాల ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న వివిధ సంస్థల ప్రతినిధులు, మహిళా సంఘాల సబ్యులకు మెమొంటోలు,సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నరసయ్య, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి చంద్రశేఖర్, సివిల్‌సప్లై డిఎం అశ్వర్థనారాయణ నాయక్, ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి, వ్యవసాయ శాఖ ఎడి పద్మావతి, పుడా ఛైర్మన్ లక్ష్మినరసమ్మ, ఎంపిపి రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, శాస్త్రవేత్త శ్రీనివాస్, ప్రకృతి వ్యవసాయం లక్ష్యానాయక్, రెడ్స్ సంస్థ భానుజ, వాసన్, టింబక్ట్ ఎపిఎంఎస్ ఎఎఫ్ ఎకాలజీ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మిల్లెట్ వంటకాలను రుచిచూస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

సంక్షేమ పథకాల అమలులో వాలెంటీర్ల సేవలు అమోఘం - ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, మే 19 ప్రభాతవార్త సంక్షేమ పథకాల అమలులో వాలెంటీర్లు చేస్తున్న సేవలు అమోఘమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వాలెంటీర్లకు వందనం కార్యక్రమం లో భాగంగా నగరంలోని కృష్ణ కళా మంది రంలో వాలెంటీర్లకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎంపి తలారి రంగయ్య జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరమేయర్ మహ్మద్‌వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాలెంటీర్లు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా, అవినీతిరహితంగా లబ్దిదారులకు అందించడంలో కీలకంగా పని చేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థద్వారా వాలెంటీర్లసేవల పట్ల ప్రజాభిప్రాయాన్ని కోరగా వారిసేవలపట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేయడమే వారుచేస్తున్న సేవలకు గుర్తింపుగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆశయా నికి అనుగుణంగా వాలెంటీర్లు పనిచేస్తూ ప్రభుత్వానికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొన్తున్నారన్నారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. విపత్కర పరిస్థితులు, కరోనా సమయంలో వాలెంటీర్లు చేసిన సేవలు మరువ లేనివి న్నారు. నగర మేయర్ మహ్మ ద్ వసీం మాట్లాడుతూ.. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వాలెంటీర్లు చేస్తున్న కృషి అమోఘం అన్నారు. ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందించిన వార్డు వాలెంటీర్లకు సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర ప్రశంసా పత్రాలతోపాటు మెడల్స్ ను అందించి, శాలువాతో అతిథుల చేతులు మీదుగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్, నాటక అకాడమి చైర్మన్ హరిత, సిడబ్ల్యూసి చైర్మన్ మేడా రామలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమాదేవి, జడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డితోపాటు పలువురు అధికారులు, కార్పోరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

వాలెంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే, జడ్పి చైర్మన్

దేవుని భూమికే శరగోపం

- లక్షల విలువచేసే దేవుని భూములకు ఎసరు - కబ్జాకు గురైన దేవుని మాన్యాలపై కదులుతున్న డొంక
- వార్త వరుస కథనాలతో బట్ట బయలవుతున్న వాస్తవాలు
- కంబదూరు ఆంజనేయ స్వామి మాన్యం కబ్జాపై తీగ లాగేకొద్ది కదులుతున్న డొంక
- సర్వే నెంబర్లను మార్చి దేవుని మాన్యాలను రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు కట్టబెట్టిన వైనం

కంబదూరు,మే 19 ప్రభాతవార్త: మండలంలోని దేవుని మాన్యాల కబ్జాపై తీగ లాగేకొద్ది డొంక కదులుతొంది. కంబదూరులోని పురాతన ఆంజనేయ స్వామి ఆలయానికి సంబంధించి మాన్యం అన్యాక్రాంతం అయిందని వార్త పత్రికలో వరుస కథనాలు ప్రచురితం కావడంతో రెవెన్యూ అధికారుల అవినీతి బట్టబయలు అవుతోంది. అనాధికలంగా దేవుని పేరుట కొనసాగుతూ వచ్చిన దేవుని మాన్యలు దేవాతయ శాఖ,అధికారుల నిర్వాకం వల్ల కబ్జాకు గురవుతు వస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం వార్త పత్రికలో వచ్చిన కథనాల ఆధారంగా దేవాదయ శాఖ అధికారులు తెలిపిన వివరాలు మేరకు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. దేవుని మాన్యలపై కన్నేసిన కొందరు భూ ఆక్రమార్కు లు రెవెన్యూ అధికారులతో చేతులు కలిపి వందల ఎకరాల దేవాలయాల భూములను అడ్డగోలుగా దోచుకుంటున్నారు. భూముల ధరలకు రెక్కలు రావడంతో లక్షల రూపాయల విలువ చేసే దేవాలయాల భూములకు ఆక్రమార్కులు ఎసరు పెడుతున్నారు. మరొక వైపు దేవాదయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల కూడా దేవుని మాన్యాలు కబ్జాదారుల కభంధ హస్తల్లో చిక్కుకుపోతున్నాయని ప్రజల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేవాధయ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 371-5,362-4,297-3,329-3 సర్వే నెంబర్లలో గల భూమి దేవుని మాన్యాలకు సంబవధించా నదని ఎండోమెంట్ అధికారులు చెబుతున్నారు. ఈ సర్వే నెంబర్లపై వార్త జాతీయ పత్రికలో ఆరాతీయగా ఆన్ లైన్ రెవెన్యూ భూ రికార్డుల్లో దేవోదయ శాఖ అధికారులు తెలిపిన సర్వే నెంబర్లు కనిపించకపోవడం అనుమానాలకు తావిస్తుంది. ఇదంతా ఒక ఎత్తయితే దేవోధయ శాఖ అధికారులు దేవుని మాన్యాలపై నిర్వహిస్తున్న వేల పాట,వాటి అధాయ వివరాలను మీడియాకు వెల్లడించకపోవడంతో ప్రజల్లో అవినీతి ఆరోపనలు వినిపిస్తున్నాయి. లక్షల్లో జీతాలు తీసుకుంటున్న ఎండోమెంట్ అధికారులు ఆలయాలను సందర్శించకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వ్వవహరిస్తున్నారనీ భక్తులు విమర్శిస్తున్నారు. రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కాస్త అంజనేయ స్వామి మాన్యం ఉన్నప్పటికీ మిగిలిన భూమి మయం కావడం గమనార్హం. దేవుని మాన్యంకు సంబంధించిన వివరాలను అధికారులు అయా భూముల్లో బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. దేవోదయ శాఖ అధికారుల నిర్లక్ష్యం, రెవెన్యూ అధికారుల మాయాజాలం వల్ల దేవుని మాన్యాలు హుష్ పటాక్ అవుతున్నాయని ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా దేవోదయ శాఖ అధికారులు మొద్దు నిద్రలు వీడి దేవాలయాల భూములను సంరక్షించాలని గ్రామస్తులు, భక్తులు కోరుకుంటున్నారు.

మాన్యం భూమి,



భూమి వివరాలు

ఆర్థిక సాయం అందించిన ఉమా

నివాళులు అర్పిస్తున్న ఉమా మహేశ్వర్‌నాయుడు

కళ్యాణదుర్గం టౌన్, మే 19 ప్రభాతవార్త : రూరల్ మండల పరిధిలో మల్లిపల్లి గ్రామంలో గొల్లనాగమ్మ మృతి చెందడంతో ఆమె మృత దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని తెలియజేసి చంద్రన్న స్ఫూర్తితో ఉమా ఆర్థిక సాయం రూ.5వేల రూపాయల అందజేసి కళ్యాణదుర్గం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాలి

- ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నేతలు ..

అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నేతలు

కళ్యాణదుర్గం, మే 19 ప్రభాతవార్త : పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్ మందస్తు ప్రచారంతో నగరంలో పలు చోట్ల బ్యానర్లు ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారని అలాంటి ప్రైవేట్ పాఠశాలలపై విదా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య రాష్ట్ర కమిటీ సభ్యుడు హణుమంతరాయుడు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ విజయ్ కుమారికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతూ పట్టణంలో పలు వీధుల్లో బ్యానర్లు కడుతూ వారిస్కూల్ గొప్పలు చెబుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్నారన్నారు. వీటిని నియంత్రించడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారని మండి పడ్డారు. ప్రైవేట్ కార్పోరేట్ స్కూల్‌లు బ్యానర్లు కడుతూ ప్రచారాలు చేస్తూ అనేక రకాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా కూడా పట్టణంలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్‌గా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వెంటనే ప్రచారానికి పాల్పడుతున్న పలు ప్రైవేట్ కార్పోరేట్ స్కూల్‌లను సీజ్ చేసి చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు తెలియజేస్తున్నామని, లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తాలూకా ఉపాధ్యక్షుడు సాయికుమార్‌నాయక్, పట్టణ నాయకులు సుదీప్, మారుతి ప్రణీత్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

లైఫ్ స్టైల్ ఎన్‌రోల్‌మెంట్‌లో భాగంగా మొక్కలు నాటిన ఫారెస్ట్ అధికారులు

మొక్కలు నాటుతున్న ఫారెస్ట్ అధికారులు

బ్రహ్మసముద్రం మే 19 ప్రభాతవార్త, : మండలంలోని బోమ్మగానిపల్లి గ్రామంలో తిమ్మప్పకొండ దగ్గర ఫారెస్ట్ అధికారులు లైఫ్ స్టైల్ ఎన్‌రోల్‌మెంట్‌లో కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ అదినారాయణరెడ్డి సమక్షలో మోక్కలు నాటి ప్రతిఒక్కరు గ్రీన్ కల్చర్ అవలంభించాలని చెట్లే మానవాళి జీవవాయువు అలాంటి మోక్కలను కాపాడుకోవాలని అధికారులు ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో యఫ్‌ఆర్‌ఓ. రాంసింగ్, ఫారెస్ట్ గార్డు సుబ్రమణ్యం, సిబ్బంది పాల్గొన్నారు

జగనన్న కిట్లను పరిశీలించిన ఆధికారులు

కిట్లను పరిశీలిస్తున్న ఆధికారులు

కంబదూరు, మే 19ప్రభాతవార్త: మండలానికి చేరుకున్న జగనన్న విద్యా కానుక కిట్లను ఎంఈఓ సాయిక్రిష్ణ, వెలుగు ఏపిఎం రాజశేఖర్ పరిశీలించారు. శుక్రవారం కస్తూరిబా గాంధీపాఠశాలలో నిల్వవుంచిన జగనన్న విధ్యాదీవేనకిట్ల యేక్క నాన్యతను, ప్రధానంగా కిట్లలో ఉంచిన పాంత్య పుస్తకాలను, భ్యాగులను, బట్టలను ఒకోక్కటి తీసి చూశారు. అనంతరం ఏపిఎం రాజశేఖర్ మండలానికి జగనన్న విధ్యాదీవేన కిట్లు ఎన్ని వచ్యోయే అడిగి తెలుసుకున్నారు.

ఘనంగా శ్రీచరణ్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న రాయకులు

కంబదూరు, మే 19, ప్రభాతవార్త: మంత్రి ఉషాశ్రీ చరణ్ భర్త వైఎస్సార్‌సీపీ ముఖ్య నేత శ్రీచరణ్ జన్మదిన వేడుకలను కంబదూరు మండల వ్యాప్తంగా వైకాపా నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కంబదూరు మండల కేంద్రంలో స్థానిక నాయకులు కేక్ కట్ చేసి శ్రీచరణ్‌కు జర్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనందరం పలువురు నాయకులు మాట్లాడుతూ శ్రీచరణ్‌కు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను కలుగ జేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవింద్, సచివాలయ మండల కన్వీనర్ గంగాధర, ఎంపిటిసి మల్లేష్, సచివాలయ కన్వీనర్లు రామస్వామి, మీసేవా కుమార్, కిరణ్, ప్రభాకర్, ఇడిగ మారుతి, బాలు, రాజు, ఫయాజ్, విద్యార్థి విభాగం నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మల్యేశ్వర స్వామి ఆలయానికి పోట్టెత్తిన భక్తులు

పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కంబదూరు, మే 19, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పురాతణ దేవాలమైన శ్రీ కమల మల్లేశ్వర స్వామి ఆలయానికి శుక్రవారం భక్తులు పోటేత్తారు. అమవాస్య కావడంతో ఆలయం లోని మల్లేశ్వర స్వామి వారికి, పార్వతి ఆమ్మ వారికి ఆలయ ఆర్చకులు ప్రత్యేకఅభిశేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయంనుంచే ఆధికసంఖ్యలోపాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అమవాస్యనాడు ఈదేవాలయంలో ప్రత్యేకపూజలుచేస్తే మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం.

మతాల ఆధారంగా వీధి పేరు వద్దు

కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, మే 19 ప్రభాతవార్త : మతాల ఆధారంగా వీధి పేరు మార్చడం సరికాదని స్థానిక ప్రజలు, హిందూ, బిజెపి సంఘాలు శుక్రవారం హిందూపురం మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, ఇన్‌చార్జ్ తహశీల్దార్‌లకు వినతిపత్రాన్ని అందచేశారు. పట్టణంలోని ముక్కిడిపేటలోని ఒక వీధి పేరును ముబారక్ మసీదు వీధిగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని అన్ని మతాల వారు నివసిస్తున్న ప్రాంతాల్లో ఒక మతం ఆధారంగా వీధి పేరును మార్చడం సరికాదని ఖండించారు. కొందరు అభ్యర్థన మేరకు పట్టణంలో వీధి పేర్లు మారిస్తే శాంతిభద్రతలకు విఘాతం కలిగించినట్లు అవుతుందన్నారు. అధికారులు వీధి పేర్లు మార్చడం మాని అభివృద్ధి పైన దృష్టి సారిస్తే మంచిదని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, మేడికుర్తి హరి, భాగ్యలక్ష్మిగౌడ్, రవితేజరెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

టిడిపి నేతను పరామర్శించిన ఉమా

టీడీపీనేతలను పరామర్శిస్తున్న ఉమా తదితరులు

కళ్యాణదుర్గం టౌన్, మే 19 ప్రభాతవార్త : రూరల్ మండలం మల్లిపల్లి గ్రామంలో తేదేపా నాయకులు కరణం సుబ్బారెడ్డి (వోటర్‌మెకానిక్) అనారోగ్య కారణాల వల్ల బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ను నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వర్‌నాయుడు పరామర్శించి, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఉమాతోపాటు నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు.

రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా రైతు సంఘం నాయకులు

రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

లేపాక్షి, మే 19 ప్రభాతవార్త : మండలంలోని కంచిన ముద్రం గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలోని విత్తన వేరుశనగను సత్యసాయి జిల్లా రైతు సంఘంనాయకులు కెవి చలపతి, జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేరుశనగ నాణ్యతలేని సరుకుగా గుర్తించామని 30 కిలోల ప్యాకెట్లు కొలిస్తే 15 కిలోలు శనగ విత్తనాలు వున్నాయన్నారు. రైతులను ఈ ప్రభుత్వం దగా చేస్తోందన్నారు. కలెక్టర్ చర్యలు తీసుకుని రైతులకు న్యాయమైన వేరుశనగ ప్యాకెట్లు పంపిణీ చేయాలని రైతు సంఘం నాయకులు కోరారు. లేనిపక్షంలో దశల వారిగా ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు.

పచ్చని పల్లెల్లో ప్రశాంతంగా జీవిద్దాం

- రూరల్ సిఐ వేణుగోపాల్, ఎస్ఐ మునీర్‌అహ్మద్

సమావేశంలో మాట్లాడుతున్న సిఐ

లేపాక్షి, మే 19 ప్రభాతవార్త : చిన్న చిన్న సమస్యలను పెద్ద గొడవలుగా మలుచుకుని కోపతాపాలతో శత్రువులుగా మిగిలే దానికంటే చెడు వ్యసనాలు వదిలి పచ్చని పల్లెల్లో ప్రశాంతంగా జీవించాలని హిందూపురం రూరల్ సిఐ వేణుగోపాల్, లేపాక్షి ఎస్ఐ మునీర్‌అహ్మద్ ప్రజలకు సూచించారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని కొండూరు గ్రామంలో రచ్చకట్టపై ప్రజలను కూర్చోబెట్టి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ కులాలు, మతాలు, వర్గాలు వీడి అందరూ సమానత్వంగా జీవితాలను గడిపినప్పుడే పచ్చని గ్రామాలు ప్రశాంతంగా వుంటాయన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏవైనా సమస్యలు వుంటే న్యాయపరంగా పరిశీలించుకోవా లన్నారు. గ్రామంలో మద్యం, మట్కా, జూదము ఎవరైనా నిర్వహించినా సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు. కుటుంబాల్లో వున్న చిన్న పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి గ్రామానికి మంచి పేరు తెచ్చే విధంగా తీర్చిదిద్దాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సిద్ధార్థ, గ్రామ రెవెన్యూ అధికారి శేషాచలం, గ్రామస్తులు పాల్గొన్నారు.

మడకశిర తేదేపాలో జోష్ నింపిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

గుండుమల తిప్పేస్వామి , డా.శ్రీనివాస్‌మూర్తి

గుడిబండ, మే 19 ప్రభాతవార్త : మడకశిర నియోజకవర్గం మూడు వైపులా కర్ణాటక రాష్ట్రంతో సరిహద్దులు వంచుకున్ని నియోజకవర్గం. ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కేడర్ బలంగా ఉంది. ఈ కేడర్‌ను కాపాడుకునేందుకు 2014 వరకూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్ధయర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి అన్ని తానై పార్టీ కార్యకర్తలకు అండగా ఉండేవారు. తదనంతరం రాష్ట్ర విభజన అనంతరం తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి తెలుగుదేశం పార్టీలోకి రావడంతో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు నూతనోత్తేజం వచ్చింది. డాక్టర్ శ్రీనివాస్‌మూర్తికి తోడు గుండుమల తిప్పేస్వామి తోడవడంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ వారికి అన్ని విధాలా తోడుగా ఉంటూ కార్యకర్తలను కాపాడుకోవడంలో ఎప్పుడూ ముందుంటారనడంలో అతిశయోక్తి లేదు. ఇటీవల మడకశిర పట్టణంలో జిల్లా స్థాయి ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు నిర్వహించడం అనుకున్న దానికంటే బాగా కార్యక్రమం విజయవంతం కావడంతో నియోజకవర్గంలోని తేదేపా కార్యకర్తలు ఫుల్ జోష్‌లో ఉన్నారు. సరిగ్గా నెల రోజుల క్రితం మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్‌గా పూర్తిగా బాధ్యతలు స్వీకరించిన గుండుమల తిప్పేస్వామికి ఎన్టీఆర్ శత జయంతి వేడుకల రూపంలో దొరికిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి తేదేపా కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గుండుమల తిప్పేస్వామి అండతో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే ఏ అభ్యర్థి అయినా సునాయాసంగా విజయం సాధించవచ్చని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. మరి తేదేపా అధిష్టానం ఏం నిర్ణయం తీసుకుంటుందో ఎంఎల్‌ఏ అభ్యర్థిత్వం ఎవరికి వరిస్తుందో వేచి చూడాల్సిందే.

శ్రీ నెట్టికంటుని సేవలో పత్తికొండ ఎమ్మెల్యే...

శ్రీవారి సేవలో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

గుంతకల్లు, మే 19 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామివారిని శుక్రవారం కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారుల పర్యవేక్షణలో ఆలయ అర్చక బృందం సంయుక్తంగా దేవాలయ సాంప్రదాయబద్ధంగా ఆమెను స్వాగతించారు. ఈక్రమంలోనే ఆమెకు శ్రీవారి మూలవరుల దర్శనభాగ్యంతో పాటు ప్రత్యేక కుంకుమార్చనలు, గోత్రనామములతో విశేషంగా పూజలను చేపట్టారు. తదుపరి అర్చక బృందం ఆమెకు శ్రీవారి ఆశీర్వాదాలతో ప్రసాదాలను వితరణగా అందచేశారు.

శ్రీనెట్టికంటుని దర్శనభాగ్యంలో...

భానుడి ప్రతాపంతో ఇబ్బందులు పడుతున్న భక్తాదులు...

- భక్తాదుల పట్ల కనీస సౌకర్యాల కల్పనలో ఆలయ అధికారుల నిర్లక్ష్యం.

- వెండి కవచధారణ అలంకరణలో శ్రీనెట్టికంటుడు

శ్రీనెట్టికంటి ఆంజనేయ స్వామివారి దేవస్థానం (దాచిన చిత్రం)


భగభగ మండే సూర్యుడు (చిత్రం)

గుంతకల్లు, మే 19 ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో అమావాస్యను పురస్కరించుకుని శుక్రవారం శ్రీవారిని విశేష అభిషేకాలతో వెండి కవచధారణ అలంకరణ సేవలుగా భక్తాదులు దర్శించుకున్నారు. ఈక్రమంలోనే భక్తాదులు శ్రీవారికి ప్రత్యేక పూజల నిర్వహణతో తమతమ మ్రొక్కుల ను తీర్చుకున్నారు. కాగా వేసవికాలంను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యల ను చేపట్టడంలో దేవస్థానం అధికారులుగా వైఫల్యం చెందారని ఆలయ ప్రాంగణంలో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత వేసవిలో భానుడి ప్రతాపం చండశాసన తీరులో ఉష్ణోగ్రతలు మరింత పెరగడంతో ఎండ తాకిడికి భక్తజనులు తీవ్ర ఇబ్బందులకు గురౌతూ శ్రీవారికి తమతమ మ్రొక్కులను తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తాదులు ఆలయ ప్రదక్షిణలతో తమతమ మ్రొక్కులు తీర్చుకునే తీరులో వేసవి తాపానికి పడుతున్న ఇబ్బందుల పట్ల స్థానికంగా అధికారులు ఛోధ్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరుండటం భాధాకరం. దేవస్థానం అధికారులుగా భక్తాదుల ఇబ్బందుల పట్ల కనీస సౌకర్యాల పట్ల తమ విధినిర్వహణ భాధ్యతలలో అలసత్వం తీరుందన్న ఆరోపణలు వినిపిస్తుండటం శోచనీయం. భక్తాదులకు అందించవలసిన కనీస సౌకర్యాల సేవల పట్ల సానుకూల ంగా స్పందించడంలోను, సుదూర ప్రాంతాల నుండి శ్రీవారి దర్శనంతో తమ మ్రొక్కులను తీర్చుకునే వారి పట్ల త్రాగునీటిని అందించడంలో కూడా అలసత్వం తీరుగా నిర్లక్ష్యం వహిస్తూ తమతమ విధులను నిర్వహిస్తున్న తీరుందని భక్తాదులు బహిరంగ విమర్శలుగా ఆరోపణలు చేస్తున్న తీరుండటం హేయమనే పేర్కొనవచ్చు. దేవస్థానం ప్రధానద్వారం ప్రక్కగాను, పడమట దిశగా త్రాగునీటి సౌకర్యార్థం ఏర్పాటుగా ధాతల సహకారంగా నీటి ట్యాంకులు ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయని, వాటి నిర్వహణ భాధ్యతల పట్ల ఆలయ అధికారుల నిర్లక్ష్యం తీరుకు నిదర్శనం కాదా అంటూ విమర్శలుగా భక్తాదులు ఆవేదనగా పేర్కొంటుండటం గమనార్హం. ఈక్రమంలోనే భక్తాదులుగా తాము సుదూర ప్రాంతాల నుండి రాగా కనీస సౌకర్యాల లేమిగాను వేసవి తాపంలో శ్రీవారి దర్శనంలో భాగంగా ప్రదక్షిణల పర్యంలో ఆలయ ప్రాంగణంలోను, పాదచారులుగా దేవస్థానం ప్రాంగణంలో ఎలాంటి వేసవి కట్టడికి సంబందించిన సేవలుగా కార్పెట్లను పర్చడంలో కూడా పిసినారితనంకు చోటిస్తూ ఏళ్ల తరబడి దేవస్థానంలో దాచిన పాత కార్పెట్లను పరుస్తూ తూతూ మంత్రంగా అక్కడక్కడ వేసి చేతులు దులుపుకున్న తీరుండటం భాధాకరం. శ్రీవారి దర్శనంలో భక్తాదులుగా దేవస్థానంకు శ్రీవారి మ్రొక్కుల రూపంలోను, ధాతల సహకారంగా ధాతృత్వం చాటుకున్న తీరులో దేవస్థానం ఆదాయంగా కోట్లు రూపాయలు సమకూరుతున్నా అది దేవాదాయశాఖ ఖజానాకు మళ్లించడమేనా... ఆలయ అభివృద్ధిలోను శ్రీవారి భక్తాదుల పట్ల వారికి కల్పించాల్సిన వసతుల పట్ల చిత్తశుద్ధి లేమిగా కనీసం త్రాగునీటిని అందించడంలోను, వేసవితాపంలో కల్పించవలసిన వసతుల పట్ల శ్రీవారి ఆదాయంను వెచ్చించక కేవలం దండుకుంటున్న తీరుండటం భాధాకరమని ఇటు దేవస్థానం అధికారుల పట్ల, అటు దేవాదాయశాఖ అధికారుల పట్ల, ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దౌర్భాగ్యం తీరుందని భక్తాదులు బహిరంగంగా విమర్శలు చేస్తున్న తీరుండటం గమనార్హం. రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా ఉన్న కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో గత కొద్దికాలంగా ధనార్జనే లక్ష్యంగా కేవలం ధాతల ధాతృత్వంతో పలు సౌకర్యాలుగా పనులను చేపట్టడం, టికెట్లుగా ధరలకు ప్రాధాన్యతగా భక్తాదుల జేబులకు చిల్లులుగా దోపిడి విధానంగా ఉండటం శోచనీయమన్న విమర్శలు లేకపోలేదు. ఏదిఏమైనా శ్రీవారి సేవలకు విచ్చేయు భక్తాదులు తమతమ మ్రొక్కులను తీర్చుకునే తీరు పట్ల వారికి కల్పించాల్సిన న్యాయమైన సౌకర్యాల కల్పన పట్ల దేవాదాయశాఖ అధికారులు చొరవ చూపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ధనార్జనే లక్ష్యంగా శ్రీవారి సేవల పేరిట టికెట్ల రూపంలో దండుకోవడంపై ఉన్న చిత్తశుద్ధితో కూడిన విధులను కొంతమేర సామాన్య భక్తుల పట్ల వెసలుబాటు కల్పించి శ్రీవారి దర్శనభాగ్యంలో ఆయా పూజా కార్యక్రమాలలో భాగస్వామ్యం చేసూ శ్రీవారి దర్శనం కేవలం ధనికులకే కాకుండా సామాన్యులకు అందించే చర్యలు తీసుకోవాలని భక్తాదులు డిమాండ్ చేస్తున్నారు.

ఆలయంలో పైకప్పు రేకులను తొలగించిన దృశ్యం

ఎంపి అవినాష్‌ను కలిసిన వైకాపా నేతలు

వైఎస్ అవినాష్‌తో వైకాపా నేతలు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, మే 19 ప్రభాతవార్త : తన తల్లి అనారోగ్యం కారణంగా హుటావుటిన పులివెందులకు వచ్చిన ఎంపి అవినాష్‌రెడ్డిని తిరుగు ప్రయాణంలో గుత్తి శివారులోని కొత్తపేట వద్ద వైకాపా నేతలు కలిశారు. మాజీ మంత్రి వివేకా హత్యకేసులో సిబిఐ ఎదుట హాజరు కావాల్సిన అవినాష్‌రెడ్డి తన తల్లి లక్ష్మీ అనారోగ్యం కారణంగా ఉన్న ఫలంగా పులివెందులకు బయలుదేరాడు. అంబులెన్స్‌లో ఆమెను తరలించారు. పట్టణ శివారులో వైకాపా నేతలు ఎంపి తల్లి ఆరోగ్యం గురించి వాకబు చేసి ఎంపి అవినాష్‌రెడ్డికి ధైర్యం చెప్పారు. అనంతరం ఎంపి భారీ కాన్వాయ్‌తో హైదరాబాద్‌కు పయనమయ్యారు.

పాడవుతున్న మహనీయుల విగ్రహాలు...!

-రోడ్డు వెడల్పు సమయంలో తొలగించి ఏర్పాటు చేయకపోవడంతో దుస్థితి-నాడు తొలగించిన వాటిలో దివంగత సీయం వైఎస్ఆర్ విగ్రహం ఒక్కటే ఏర్పాటు-రాజకీయ పార్టీలకు సంబంధంలేని మహనీయుల విగ్రహాలు కావడంతోనే నిర్లక్ష్యం -పంచాయితీ కార్యాలయ ఆవరణంలో కళ్లముందరే శిథిలమవుతున్న విగ్రహాలు

పంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఆలనా పాలనాలేక పాడవుతున్న జ్యోతిరావ్ పూలే, బాబు జగ్జీవన్‌రాం, మౌళానా అబుల్ కలాం ఆజాద్, భక్త కనకదాసు విగ్రహాల దృశ్యాలు

ఉరవకొండ, మే 19 ప్రభాతవార్త : తమ ఆదర్శభావాలు, నడవడికలతో దేశ, రాష్ట్ర కీర్తిప్రతిష్టలనే ఇనుమడింపజేసిన స్ఫూర్తిప్రధాతలు, మహనీయుల విగ్రహాలు నేడు ఆలనా పాలనాలేక కళ్లముందనే శిథిలమైపోతున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారు. పట్టణంలో ప్రధాన రోడ్డు వెడల్పు పనులు చేపట్టిన సమయంలో అడ్డంగా ఉన్నాయని తొలగించిన సామాజిక ఉద్యమకారుడు జ్యోతిరావుపూలే, భారతదేశ తొలి ఉప రాష్ట్రపతి బాబు జగ్జీవన్‌రామ్, తొలి విద్యాశాఖా మంత్రి మౌళానా అబుల్ కలాం ఆజాద్, ప్రముఖ వాగ్గేయకారుడు భక్త కనకదాసు విగ్రహాలను తిరిగి ఏర్పాటు చేయకపోవడంతో మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో శిథిలావస్థకు చేరుకొంటున్నాయి. మహనీయుల విగ్రహాలతోపాటు నాడు తొలగించిన దివంగత సీయం వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని వైసీపీ నాయకులు ఏర్పాటు చేయగా ఏ రాజకీయ పార్టీకూ సంబంధంలేని వ్యక్తులు కాబట్టి మిగిలిన విగ్రహాల గూర్చి ఏ పార్టీ కూడా పట్టించుకోకపోవడం విశేషంగా చెప్పాలి. దాదాపు 5 సంవత్సరాల కాలం గడుస్తున్నా తొలగించిన విగ్రహాలకు తిరిగి ఏర్పాటు చేయడానికి అటు అధికార యంత్రాంగం, ఇటు వాటిని ఏర్పాటు చేసిన సంఘాలు, పార్టీలుగాని స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. పలు పార్టీలు, సంఘాలు విహ్రాలను మళ్లీ ఏర్పాటు చేయడానికి స్థలం చూపి అనుమతులివ్వాలని అనేకమార్లు అధికారులను విన్నవించినా స ంబంధిత శాఖల అధికారులు అనుమతులు మంజూరు చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇటీవల ఎంఆర్‌పీఎస్ వైఎస్ఆర్ విగ్రహం వెనుకాల బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. భక్త కనకదాసు విగ్రహాన్ని మళ్లీ ఏర్పాటు చేయడానికి కురుబ సంఘం సైతం ప్రయత్నాలు చేపట్టినా ఇంకా కార్యరూపం దాల్చలేదని చెప్పాలి. మిగిలిన విగ్రహాల్లో అబుల్ కలామ్ ఆజాద్, జ్యోతిరావు పూలే విగ్రహాల గూర్చి పట్టించుకునేవారే లేకుండా పోయారు. విగ్రహాలను ఇలాగే మరికొంత కాలం నిర్లక్ష్యంగా వదిలేస్తే అవి మరింత పాడైపోయి తిరిగి ఏర్పాటు చేయడానికి వీలులేకుండా శిథిలమవుతాయని మేజర్ పంచాయతీ కార్యాలయంలో విగ్రహాలను పరిశీలిస్తే స్పష్టమౌతుంది. ఇప్పటికైనా ప్రభుత్వ, అధికారులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

మహిళా కుస్తీ క్రీడాకారుల పోరాటానికి జనవాది మహిళా సంఘం మద్దతు

జనవాది మహిళా సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జె.చంద్రకుమారి

బళ్లారి, మే19, ప్రభాతవార్త ; మహిళా కుస్తీ క్రీడాకారులపై లైంగిక దౌర్జన్యం జరిపిన ఆరోపణ ఉన్న భారతీయ కుస్తీ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిడ్జ్‌భూషణ్‌చరణ్‌సింగ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ అంతర్జాతీయ పథకం విజేతలైన కుస్తీ క్రీడాకారులు ఢిల్లీలో జరుపుతున్న పోరాటానికి జనవాది మహిళా సంఘం మద్దతునిస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చంద్రకుమారి తెలిపారు. గురువారంనాడు పత్రికా ప్రకటన విడుదల చేసిన ఆమె నిందితుల్ని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో లైంగిక దౌర్జన్యానికి పాల్పడిన అధ్యక్షుడు బ్రిడ్జ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహిళా కుస్తీ క్రీడాకారులు జరుపుతున్న పోరాటానికి తమ జనవాది మహిళాసంఘం మద్దతునిస్తుందని స్పష్టం చేశారు. భారతదేశంలో ప్రధాని మోదీ బేటి బచావో బేటీ పడావో అనే నినాదం ఆచరణలోకి రాలేదని, ఒట్టి నాటకమని ఆరోపించారు. బ్రిడ్జ్‌భూషణ్‌సింగ్ కొందరు కుస్తీ కోచ్‌లు మహిళా కుస్తీ క్రీడాకారులపై లైంగిక దౌర్జన్యం జరిపారని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని న్యాయం కల్పించాలని కుస్తీ క్రీడాకారులు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా

బాల్యవివాహాలను నిర్మూలిద్దాం - ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి

పామిడి, మే 19 ప్రభాతవార్త

బాల్యవివాహాలను నిర్మూలిద్దాం.. ఆడపిల్లలకు బంగారు భవిష్యత్తును ఇద్దామని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికల సాధికారిత, బాల్య వివాహాలు వాటి కారణంగా ఉత్పన్నమయ్యే సమస్యలపై అవగాహణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ఇంటర్నెట్ విని యో గం పెరిగిందని ఫలితంగా బాలబాలికలు, విద్యార్థులు వక్రమార్గంలో పయ నిస్తూ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అందువల్ల ఇంటర్నెట్ వ్యవహా రాలకు దూరంగా ఉంటూ విద్యాభ్యాసంపై దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. బాల్యవివాహాలు అనర్థదాయకమని, బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాల్సిన భాద్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఐసిడిఎస్ పిడి శ్రీదేవి మాట్లాడుతూ ఆడపిల్లల తల్లిదండ్రులు వారిని భారంగా చూడకుండా విద్యనభ్యశించటానికి ప్రోత్సాహాన్ని అందిస్తూ వారిలో మనోస్థైర్యాన్ని నింపాలని తెలిపారు. 15 ఏళ్ళు దాటిన వెంటనే వివాహం చేయటం ద్వార కలిగే అనర్థాలు, 18 ఏళ్ళు దాటిన తరువాత వివాహం చేస్తే ఎదుర య్యే సమస్యలను వివరిస్తూ బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దని వాటిని ప్రోత్సహిస్తే చట్టపరంగా శిక్షార్హులని తెలియజేశారు. ఎస్ఐ చాంద్‌బాషా మా ట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలపై ప్రతిఒక్కరికీ అవగాహణ అవసరమని అందువల్ల గ్రామస్థాయిలో ఓ కమిటీని రూపొందించి ప్రజలకు అవగాహణ కల్పిం చాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. బాల్యవి వాహాల సమాచారాన్ని మా దృష్టికి తీసు కొస్తే వాటిని నిర్మూ లిస్తామని వెల్లడించారు. ఈకా ర్యక్రమంలో తహశీల్దార్ సునీతాబాయి, ఈఓ ఆర్‌డి శశికళ, ఐసిడిఎస్ సిడిపిఓ నాగమణి, సూపర్‌వైజ్ రామలక్ష్మమ్మ, 1098 చైల్డ్‌లైన్ కో-ఆర్డినేటర్ బాలాజీ, ఎంఈఓ జయానాయక్, డిసిపిఓ సుబ్రమణ్యం, వైస్ఎంపీపీ కాయల మహేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మూలి నాగేశ్వర్‌రెడ్డి, ఎంఎ టీసీలు సభ్యులు మజ్జిగ రాజశేఖర్, సుధర్శన్‌శర్మ, సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయాల మహిళా పోలీసులు, అంగన్ వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహణ కల్పిస్తున్న ఎంపీపీ భోగాతి

అనుమతులు లేకుండా నడుపుతున్న కళాశాలలను సీజ్ చేయాలి

అనంతపురం న్యూటౌన్, మే 19 ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ అను మతులు లేకుండా నడుపుతున్న ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలలో కళాశాలను సీజ్ చేయాలని కెఎస్ఆర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ మీటింగ్ జరుగుతున్న సందర్భంగా కెఎస్ఆర్‌పాఠశాల ముందు ఐక్య విద్యార్తి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, ఏఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పృథ్వి, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ మాట్లాడుతూ.. నగరంలో ఉన్న ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాల కళాశాలలకు అనుమతులు లేకుండా నడు పుతున్నారని డీఈఓ, ఆర్ఐఓకి పిర్యాదు చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ సాయిరామ్‌కి ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిఎస్ఐవి నాయకులు వినోద్ ఎస్ ఎఫ్ఐ నాయకులు శివ, చంద్ర, ముస్తఫా ఏఐఎస్‌బి నాయకులు మారుతి, నాగార్జునరెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

డీఈఓకి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సమైక్య నాయకులు

సెలవులలో పాఠశాలల్లో అడ్మిషన్లు చేస్తే చర్యలు తీసుకుంటాం
- ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల యాజమాన్యంకు డీఈఓ హెచ్చరిక

అనంతపురం న్యూటౌన్, మే 19 ప్రభాతవార్త

నగరంలోని కెఎస్ఆర్ స్కూల్‌లో శుక్రవారం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలతో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరామ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడు తూ.. పదవతరగతి పరీక్ష ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను అభినందించారు. పిల్లలకు ఒత్తిడి కలిగించకుండా బోధన చేయాలన్నారు. సెలవుల్లో అడ్మిషన్లు చేయరాదని హెచ్చరించారు. ఈ సమావేశానికి డివిఇఓ, ఎం.వెంకటరమణ నాయక్, ఆర్ఐఓ, జి.సురేష్‌బాబు, డివైఇఓ, వి.పద్మప్రియ, డివైఇఓ, శంకర్‌ప్రసాద్, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవిందనాయక్, ఎంఈఓ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈఓ ఎం.సాయిరామ్

క్రైస్తవులకు విదేశీ విద్య దూరం చేస్తున్న జగన్

అనంతపురం అర్బన్, మే 19 ప్రభాతవార్త

విదేశీ విద్య పథకాల్లో ఇష్టారాజ్యంగా నిబంధనలను తీసుకొస్తూ క్రైస్తవులకు విదేశాల్లో చదువుకునే అవకాశాన్ని జగన్ ప్రభుత్వం దూరం చేస్తోందని తెలుగుదేశం క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్ పేర్కొన్నారు. క్యూఎస్ ర్యాకింగ్ టాప్ 200లో ఉన్న విశ్వవిద్యాలయాల్లో సీటు పొందిన వారికి సాయం చేస్తామని తొలుత చెప్పి ఇప్పుడు మాట మార్చి టాప్ 50 విశ్వవిద్యాలయాల్లో సీటు పొందిన వారికే సాయం చేస్తాము అనడం క్రైస్తవ పిల్లల ఆశలపై నీళ్లు చల్లడమేనని అన్నారు. ఎక్కువ మంది విదేశీ విద్య అవకాశం లభించేలా సరళ తర నిబంధ నలను పెట్టకుండా సబ్జెక్టుల వారీగా నిబంధన ఎందుకనే నీకైనా అర్థమవుతోందా జగన్ గారూ..? తెలుగు దేశం ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అంబేడ్కర్ విదేశీ విద్య కింద క్రైస్తవ పిల్లలను ఒక్క రేషన్ కార్డు ఉంటే చాలునని తెలుగుదేశం ప్రభుత్వంలో 68 మంది క్రైస్తవ పిల్లలను విదేశీ విద్య కింద విదేశాలకు పంపించడం జరిగిందన్నారు. ఈ నాలుగేళ్లలో మీ ప్రభుత్వంలో ఒక్కరినైనా పంపించారా అని ఈటె స్వామిదాస్ సవాల్ విసిరారు. క్రైస్తవుల మీద విశ్వసనీయత ఎవరికుందో దీన్ని బట్టి అర్థమవుతోందన్నారు.

ఈటె స్వామిదాస్

తెలుగువారు గర్వించదగ్గ వ్యక్తి నీలం

అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో

తెలుగువారు గర్వించదగ్గ వ్యక్తి నీలం సంజీవరెడ్డి అని పలువురు వక్తలు కొనియాడారు. నీలం సంజీవరెడ్డి 110 జయంతి సంద ర్భంగా ఏడిసిసి మాజీ అధ్యక్షుడు తరిమెల కోనారెడ్డి ఆధ్వర్యంలో శ్రీకంఠం సర్కిల్‌లోని నీలం సంజీవ రెడ్డి విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. దేశ రాష్ట్రపతిగానీలం సంజీవరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అందరూ గర్వించ దగ్గ విషయాలన్నారు. 1913మే 19న అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామంలో ఓ రైతుబిడ్డగా జన్మించారు. నీలం రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారు. 1962లో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా, 1964లో కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రిగా, 1967లో లోక్ సభ స్పీకర్‌గా ఎంపికయ్యారు. 1977లో ఏకగ్రీవ రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 1996 జూన్ 1న బెంగుళూరులో పరమపదించారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మాజీ చైర్మన్ నల్లపురెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు రమణ, వెన్నుపూస రామచంద్రారెడ్డి, పలువురు పాల్గొని నివాళులు అర్పించారు.

నీలం సంజీవరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యాలు

బాలల సమగ్ర వికాసానికి సమిష్టి కృషి
- మండలితో నల్లాని భేటి

అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో

నేటి సాంకేతిక యుగంలో బాలల సమగ్ర వికాసానికి సాహితీవేత్తలు, సామాజిక కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ప్రముఖ విద్యావేత్త, రచయిత్రి, కేంద్ర ప్రభుత్వ రాజ్య మహిళా సమ్మాన్ అవార్డు గ్రహీత, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ చైర్ పర్సన్ నల్లాని రాజేశ్వరి కోరారు. పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి విద్యతోపాటు సాహిత్య, కళలు, క్రీడారంగాల్లో కూడా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. తిరుపతి బ్లిస్ హోటల్‌లో శుక్రవారం మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్‌తో జరిగిన ఆత్మీయ భేటీలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా శాలువా, జ్ఞాపికతో మండలి ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఇండియన్ ఆర్ట్ హిస్టరీ కాంగ్రెస్ జనరల్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ దాసరి కిరణ్ క్రాంత్ చౌదరి, శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధికార ప్రతినిధి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన చర్చలో నల్లాని రాజేశ్వరి పరిశోధన పత్రాన్ని సమర్పించారు.



పరిశోధన పత్రాలను సమర్పిస్తున్న నల్లాని

జెసి పవన్‌రెడ్డిని కలిసిన చిన్న జలాలపురం సుధాకర్

శింగనమల, మే 19 ప్రభాతవార్త

అనంతపురం టిడిపి పార్లమెంట్ ఇన్‌చార్జ్ జేసి పవన్‌రెడ్డిని తెలుగు యువత నాయకులు బోయ సుధాకర్ హైదరా బాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024 లో తెలుగు దేశం పార్టీ గెలుపు కోసం కృషి చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. నారాచంద్రబాబు నాయుడుని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిస్థితులపై అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.

జెసి పవన్‌రెడ్డి తో చిన్న జలాలపురం సుధాకర్

ఘనంగా వేద పండితుల సన్మాన కార్యక్రమం

వేద పండితులను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని తపోవనంలో గల శ్రీవేద గాయత్రి దేవాల యంలో శుక్రవారం ఘనంగా వేద పండితుల సన్మాన కార్యక్రమం జరిగింది. శ్రీవేద గాయత్రి దేవాలయ సభా మండపం తపోవనంలో శుక్రవారం సురేస్ రామదాసి పంతులు చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు పిలుపు మేరకు తపోవనం బ్రహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో అర్చక, పౌరోహిత, వేద పండితుల సన్మాన కార్యక్రమం జరిగింది. దాదాపుగా 60 మంది వేద పండితులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమములో సురేష్ రామదాసి మాట్లాడుతూ.. సనాతన ధర్మాన్ని, హిందూ ధర్మ రక్షణ కోసం అన్ని వర్గాల వారిని కలుపుకుని ప్రతి ఒక్కరూ కృషి చేసి మన వేద భూమిని, భారతదేశ ఔనత్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో శ్రీవేద గాయత్రి దేవాలయ కమిటీ సభ్యులు, బ్రహ్మణ సవా సమితి అధ్యక్షులు సుంకేసుల సత్యనారాయణ, ఇతర సభ్యులు, శ్రీసాయి చైతన్య చారిటబుల్ ట్రస్టు సభ్యులు, కాళీదాసరాజు, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు పర్యటనకు రోడ్డు క్లియర్ చేసిన చంద్రదండు నేతలు

రోడ్డును క్లియర్ చేస్తున్న చంద్రదండు నేతలు

అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో

విజయనగరం జిల్లా ఎస్ కోటలో భారీ వర్షాలకు చెట్లు అన్ని రోడ్లకు ఇరువైపులా పడడంతో చంద్రబాబు నాయుడు పర్యటనకు అడ్డంకులు లేకుండా చెట్లు, ప్లెక్సీలు, భారీ ప్లెక్సీలను చంద్రదండు వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర మాంస అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ చంద్రదండు ప్రకాష్‌నాయుడు నాయకత్వాన రోడ్డు క్లియర్ చేశారు.

శివయ్య కుటుంబాన్ని పరామర్శించిన తహశీల్దార్ మోహన్‌కుమార్

బుక్కరాయసముద్రం, మే 19 ప్రభాతవార్త

పసులూరు గ్రామానికి చెందిన తలారి శివయ్య నిన్నటి దినము వ్యవసాయ అవసరాల కొరకు అప్పుల చేసి ఆత్మహత్య చేసుకున్న మృతుడు శివయ్య కుటుంబాన్ని శుక్రవారం బుక్కరాయసముద్రం మండల తహ శీల్దార్ మోహన్‌కుమార్ వారి కుటుంభ సభ్యలైన శివయ్య భార్య,వారి పిల్లలను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లడుతూ ప్రభుత్వనికి నివేదికలు పంపీ నష్టపరిహారం వచ్చేలా చేస్తామని హామీఇచ్చారు. స్కూల్ వదిలేసిన అమ్మాయిని ఐసీడిఎస్ అదికారులతో చర్చించి హాస్టల్ వసతి ఉన్న పాఠశాలలో చేర్పిస్తామన్నారు. అదేవిదంగా మిగిలిన ముగ్గురు పిల్లలను హాస్టల్ వసతి ఉన్న పాఠశాలలో చేర్పిస్తామన్నారు.ఆయన వెంట మండల వ్యవసాయశాఖ అధికారి శ్యామ్ సుందర్‌రెడ్డి,సర్పంచు కల్పనా చినపరెడ్డి,పంచాయితీ కార్యదర్శి రవికుమార్‌రెడ్డి,విఆర్ఓ శిల్పా,మహిళా పోలీసు రాజకుమారి,ఆశావర్కర్ పుహాసిని, ఉద్యాన సహాయకురాలు మునికుమార్ తదితిరులు పాల్గొన్నారు

శివయ్యకుటుంబాన్ని పరామర్శిస్తున్న తహశీల్దార్ మోహన్‌కుమార్

22 నుంచి తాలూకా కేంద్రాల్లో రిలే దీక్షలు

అనంతపురం న్యూటౌన్, మే 19 ప్రభాతవార్త

.ప్రభుత్వం కొలువుదీరిన తొలవాళ్లలో, నాడు పాదయాత్ర సమయంలో ప్రతిపక్ష నేతగా ఇచ్చిన రాజకీయ హామీలుగా ఉన్న సిపిఎస్ రద్దు 25-11-1993కు ముందు నియమించబడిన ఎస్‌మ్‌ార్ కంటింజెంట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, డిఎలు విడుదల, మెరుగైన పిఆర్‌సి వంటి న్యాయసమ్మతమైన సమస్యలకు పరిష్కా రం లభిస్తుందని యావత్ ఉద్యోగలోకం ఎదురు చూసినాడు భంగపాటుకు గురైందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, జిల్లాప్రదాన కార్యదర్శిరామునాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఆందోళన కార్యక్రమాల వివరాలతో ఒక అభ్యర్థన పత్రాన్ని సంబంధిత పోలీసు శాఖ వారికి ముందస్తు సమాచారం కోసం, అనుమతిని కోరుతూ దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగు లు చేపట్టే రిలే నిరాహార దీక్ష ఎట్టి పరిస్థితుల్లోనూ విజయవంతం చేసి తీరుతామన్నారు.

విఆర్‌కు నాలుగో పట్టణ సిఐ జాకీర్‌హుసేన్

అనంతపురం, మే 19, ప్రభాతవార్త, ప్రతినిధి

అనంతపురం నాలుగో పట్టణ సిఐ జాకీర్ హుసేన్‌ను విఆర్‌కు పంపిస్తూ జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఉత్తరులు జారీ చేశారు. అనంతపురం నాలుగో పట్టణ పోలీసుస్టేషన్ సిఐగా ఆర్.ప్రతాప్‌రెడ్డిని, యాడికి సర్కిల్ సిఐగా శంకర్‌రెడ్డిని అటాచ్మెంట్‌పై బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ రెండు చోట్ల పని చేస్తున్న సిఐ జాకీర్‌హుసేన్ ఖాన్, బి.రామకృష్ణలను విఆర్‌కు తీసుకొచ్చారు.

జగనన్న ఆణిముత్యాల అవార్డ్స్‌కు 53 మంది విద్యార్థులు ఎంపిక
- రాష్ట్ర స్తాయి పురస్కారానికి ఒక విద్యార్థి ఎంపిక - 25న నియోజకవర్గ స్థాయిలో ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా పురస్కారాలు అందజేత - అనంతపురం డిఇఓ ఎం.సాయిరామ్

అనంతపురం న్యూటౌన్, మే 19 ప్రభాతవార్త

.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం టెన్త్ టాపర్లకు జగన్న ఆణిముత్యాల అవార్డ్స్‌ను అందజేయనుంది. అందులోభాగంగా అనంతపురం జిల్లా స్థాయికి 23 మంది, నియోజకవర్గ స్థాయికి 30 మంది టాపర్లను మొత్తం 503 మందిని రాష్ట్ర విద్యాశాఖ ఎంపిక చేసి జిల్లాకు జాబితాను పంపించినట్లు అనంతపుర ఎం.సాయిరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లాలో నియోజ కవర్గానికి ముగ్గురు చొప్పున 24 మందిని ఎంపిక చేశారని, ఒకే మార్కులు వచ్చిన ఆరు మందిని అదనంగా ఎంపిక చేశారని, అదే విధంగా జిల్లా స్థాయికి 21 మందిని ఎంపిక చేయగా, మరో ఇద్దరికి ఒకే విధంగా మార్కులు రావడంతో 23 మందిని ఎంపిక చేశామని తెలిపారు. జిల్లా స్థాయి టాపర్లకు రూ.50 వేలు, 30వేలు, 15వేలు, నియోజకవర్గ స్థాయి టాపర్‌కి రూ.15వేలు, 10వేలు, 5వేలు నగదుతోపాటు మెమెంటో అందజేసి శాలువాతో సన్మానించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయి పురస్కారానికి బి.పప్పూరు ఏపిఎస్‌డబ్ల్యూఆర్ విద్యార్థి డి.మధుసూధన్ ఎంపిక అయ్యారు. ఈ విద్యార్థికి ఈ నెల 31న రాష్ట్రస్థాయిలో నగదు పురస్కారం రూ.లక్ష అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యార్థి జిల్లా స్థాయిలో కూడా పురస్కారం అందుకుంటున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి సంబంధించి పది కమిటీలు వేశామని, ఈ పురస్కారాల కార్యక్రమాన్ని కమటీ సభ్యులు విజయవంతంగా నిర్వహి ంచాలని డీఈఓ ఆదేశించారు.

ఇంటర్మీడియెట్ విద్యార్థులకు కూడా అవార్డులు : అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న 54 మంది విద్యార్థులు జగనన్న ఆణిముత్యాలు అవార్డులకు ఎంపికైనట్లు, డివిఈఓ వెంకటరమణ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయికి 18 మంది, నియోజకవర్గ స్థాయికి 36 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. టెన్త్ క్లాస్ విద్యార్థులతోపాటు ఇంటర్మీడియెట్ విద్యార్థులకు కూడా ఒకే వేదికపై పురస్కారాలు అంద జేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర రాజకీయాలలో అపర చాణక్యుడు నీలం సంజీవరెడ్డి
- మాజీ ఏడిసిసి చైర్మన్ తరిమెల కోనారెడ్డి

గార్లదిన్నె, మే 19 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూర్లు రామంలో స్థానిక ప్రధాన కూడలిలో ఉన్నటువంటి మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి సర్కిల్‌లో ఆయన 110 జయంతి సందర్భంగా ఎన్ఎస్ఆర్ అభిమానులు యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన జయంతి వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహించ సాగారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఏడిసిఇస చైర్మన్ తరిమెల కోనారెడ్డి అధయక్షతన ఏకె నరసింహులు ఆధ్వర్యంలో నీలం సంజీ వరెడ్డి 110 జయంతి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో ఏకగ్రీవ రాష్ట్రపతి గా తెలుగు వారి గర్వించ దగ్గ బిడ్డగా ఆయన ఎన్నో పదవులను అధిరోహించి తెలుగు వారికి ఎంతో కీర్తి ప్రతిష్టలు నిలిపారని 1913 సంవత్సరంలో అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామం నుంచి చిన్నపరెడ్డి, చిన్న సుబ్బమ్మ దంపతులైనటువంటి వారికి జన్మించిన నీలం సంజీవరెడ్డి చిన్నతనం నుంచి స్వాతంత్ర్య ఉద్యమాల్లో పాల్గొని దేశంపై ఎంతో భక్తితో గౌరవంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఉన్నతమైన పదవులు తొలి ముఖ్యమంత్రిగా లోక్ సభ స్పీకర్‌గా రాజ్య సభ సభ్యుడిగా, మంత్రిగా ఉపరాష్ట్రపతిగా పదవులు అలంకరించి ఢిల్లీలో తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలిపే విధంగా పరిపాలన కార్యాన్ని సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో తరిమెల రంగారెడ్డి మాజీ కబాడీ చైర్మన్ బుక్కచెర్ల నల్లపరెడ్డి, కల్లుమడి ఓబిరెడ్డి ఇల్లూరు నరసింహులు తిరుపతి నాగరాజు, రైస్ మిల్లు వెంకటరాముడు, రైస్ మిల్లు తిరుపాలు, రైస్ మిల్ పుల్లారెడ్డి, బొగ్గు వెంకటేష్, చీమల కేశవయ్య, బృందావన రామాంజి, ఎగువపల్లి రవి, మాజీ సర్పంచు పెద్దన్న పిల్లల గంగాధర్, నల్లపరెడ్డి, కోటం సుబ్బిరెడ్డి, కృష్ణారెడ్డి, గట్టు రామకృష్ణారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి కిరణ్‌కుమార్ యాదవ్, ఎన్ఎస్ఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నీలం సంజీవరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యాలు

క్లాక్ టవర్ బ్రిడ్జికు మహాత్మా జ్యోతిరావు పూలే పేరు పెట్టాలి
- బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య

గార్లదిన్నె, మే 19 ప్రభాతవార్త

గార్లదిన్నె అనంతపురం నగరంలో క్లాక్‌టవర్ వద్ద 4 వరుసల రోడ్డు వంతెనకు సంఘసంస్కర్త అయిన మహాత్మాజ్యోతిరావు పూలే పేరు పెట్టాలని తెలుగు దేశం పార్టీ బిసి సెల్ విభాగం శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెం డెంట్ తిరుమల్‌రెడ్డికి వినతిపత్రం అంద జేశారు. జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మినరసింహులు, నగర అధ్యక్షులు సిమెంట్ పో లన్న, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు కొండ, మల్లికార్జున, జిల్లా బిసి సెల్ నాయకులు చంద్రాయుడు, బ్యాళ్ల నాగేంద్ర, నాగమణి, నారాయణ స్వామి తదితరులు పాల్గొని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనం తపురం బిసి సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతిరావు పూలే పేరును పెట్టడం వలన భావితరాలకు జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగించేందుకు దోహదపడుతుందని తెలిపారు. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు చొరవచూపాలని కోరారు. సూపరింటెండెంట్ తిరుమల్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ విన్నపాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన తెలిపారు.

వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నేతలు

ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకండి
జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు

అనంతపురం, మే 19, ప్రభాతవార్త, ప్రతినిధి

జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఏ.ఆర్ సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ, అనంతపురం, అనంతపురం రూరల్ పరిధిలోని పోలీసుల పరేడ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసులు అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యం మెరుగుదల కోసం ప్రతి రోజూ గ్రౌండు, ప్రాక్టీస్ వదలకూడదని తెలిపారు. జిల్లా పోలీసు ఆసత్రిలో ఇసిజి మిషన్ అందుబాటులో ఉందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, డీఎస్పీలు ఎం.అంథోనప్ప, జి.ప్రసాదరెడ్డి, బి.వి.శివారెడ్డి, శ్రీనివాసులు, రెండు సబ్ డివిజన్ల సిఐలు, ఎస్ఐలు, పలువురు ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల పరేడ్ తనిఖీలో ఎస్పి

ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన దండు

శింగనమల, మే 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని మదిరేపల్లి గ్రామంలో శ్రీ ఆంజినేయస్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ.20వేలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరికీ ఆంజినేయస్వామి ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో శ్రీ ఆంజినేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు, మదిరేపల్లి గ్రామ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న దండు శ్రీనివాసులు

త్వరలోనే పిఎసిఎస్‌లో ఆన్‌లైన్ సేవలు
- ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత

అనంతపురం

04ATP19_04ATP19.qxd 19-05-2023 PM 11:33 Page 1

ప్రతి పక్షాల మాటలు నమ్మవద్దండి

- రాష్ట్ర అభివృద్ధికి అడుగడుగునా అడ్డు - వచ్చే ఎన్నికల్లో మళ్లీ బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధం

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి, మే 19 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలను ఆదుకోవాలన్న సంకల్పంతో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అందజేస్తూ మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజలను మభ్యపెట్టే విధంగా మాట్లాడుతున్నారని వారి మాటలను నమ్మవద్దని ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరధిలోని 16వ వార్డు పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ కరపత్రాలను అందజేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో నెలకొన్న సమస్యలు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి ప్రతిపక్ష పార్టీల నాయకులు అడుగడుగునా అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. వైకాపా సర్కారు ప్రజలకు మంచి చేస్తుంటే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు బురద జల్లే కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు. కెజి నుంచి ఆ ంగ్ల మాధ్యం తీసుకొచ్చి ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదివే విధంగా విద్యా వ్యవస్థ లో సమూల మైన మార్పులు తీసుకొచ్చారన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా కార్పోరే ట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశా లలను తీర్చి దిద్దుతున్నామ న్నారు. ఇలాంటి ఎన్నో మంచి కార్యక్ర మాలు చేస్తున్న ప్రతిపక్షాలు అడుగడు గునా అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి మళ్లీ బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే వార్డు పరిధిలోకి రాగానే వైకాపా నాయకులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్, నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి

గడపగడపకు ప్రజల నుంచి స్పందన - ఎమ్మెల్యే తిప్పేస్వామి

అగళి, మే 19 ప్రభాతవార్త

గడపగడపకు జగన్ అందిస్తున్న సంక్షేమం గురించి వివరిస్తుండగా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. కెంకెర, వడగుంటన పల్లి గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని గురించి వారికి అందిన లబ్ధి గురించి వివరించడంతోపాటు ప్రజల నుంచి వస్తున్న సమస్యలను తెలుసుకున్నారు. జగన్ ప్రభుత్వం ఎలాంటి అవినీతికి తావు లేకుండా ప్రజలకు వచ్చే సంక్షేమ డబ్బులను వారి ఖాతాల్లోకి చేర్పించారని, మధ్యవర్తులు లేని పాలన ఇది అని అందుకే రాబోవు ఎన్నికల్లో జగన్‌ను గెలిపించడంతోపాటు ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ఎ మ్మెల్యే ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకా కామరాజు, ఎంపిడిఓ నరేంద్రకుమార్, ఆర్ఐ గు ర్రన్న, ఎస్ఐ లావణ్య, పంచాయితీ కార్యదర్శి ఫణిరాజ్, విఆర్ఓ రాజ్‌కుమారి, కన్వీనర్ మహేంద్ర, సచివాలయాల కన్వీనర్ శివన్న, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, సర్పం చులు నటరాజు, రంగయ్య, శివన్న, ఎంపిటిసిలు సురేష్, సతీష్, నాయకులు లింగరాజు, సర్పంచు వెంకటస్వామి, డీలర్ కాంతరాజు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు ఎమ్మెల్యే తిప్పేస్వామి

పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం రూరల్,మే19ప్రభాతవార్త:

కిశే పరిటాల రవీంద్ర జ్ఞాపకార్థం పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాప్తాడు ధర్మవరం సూపర్ లీగ్ మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం అనంత రూరల్ మండలం కురుకుంటలో మాజీ మంత్రి పరిటాల సునీత నాయకులతో కలసి ప్రారంభించారు. ముందుగా ఎన్‌టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. మొదటిరోజు మ్యాచ్‌లో పూలకుంట కందుకూరు జట్లు పాల్గొన్నగా పూలకుంట జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్‌ను ఎంచుకోగ పరిటాల సునీత మ్యాచ్‌ను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశే పరిటాల రవీంద్ర జ్ఞాపకార్థం పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాప్తాడు ధర్మవరం సూపర్ లీగ్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఐదు రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులకు టిఫిన్,తాగునీరు,మజ్జిగ,భోజన వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జింకా సూర్య నారాయణ, మాజీ జెడ్పిటిసి వేణు గోపాల్,మాజీ కన్వీనర్లు జయకృష్ణా, లక్ష్మి నారాయణ, అనుబంధ సంఘాల అధ్యక్షులు రాగే మురళి,బుల్లెట్ రఫి, నాగభూష ణం, సాకే వీరాంజేనేయులు, రామాంజినేయులు, మంజునాథ్, ఓబుళపతి, నారాయణ స్వామి,చిన్నంపల్లి మాజీ సర్పంచ్ కొండయ్య, మహిళా నాయకురాలు, అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

మ్యాచ్‌ను తిలకిస్తున్న దృశ్యం

మిస్సమ్మ స్థలాన్ని కబ్జా కోరుల నుంచి కాపాడండి

- స్థానిక ప్రజలకు విద్యా సంస్థలకు రక్షణ కల్పించండి - ముగ్గురు ముఖ్యమంత్రులు మిస్సమ్మ స్థలాన్ని కాపాడారు - సీఎం జగన్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ లేఖ

అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కేంద్రంలో దాదాపు 2 వందల కోట్ల రూపాయల విలువ చేసే క్రైస్తవ మిషనరీ మిస్సమ్మ కాంపౌండ్ స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు శుక్రవారం రామక్రిష్ణ సీఎంకు ఓ లేఖ రాశారు. 7 ఎకరాల 67 సెంట్లు ఉన్న మిస్సమ్మ కాంపౌండ్ సిఎస్ఐ చర్చి స్థలాన్ని దౌర్జన్యంగా కబ్జా చేసేందుకు మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి కుటుంబం ప్రయత్నిస్తోందని స్పష్టం చేశారు. 2007 నుంచి బిఎస్ఆర్ సోదరులు గురునాథరెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, రెడ్డప్పరెడ్డి విశ్వ ప్రయత్నం చేసున్నారని గుర్తుకు తెచ్చారు. ఆయా భూముల్లో నివాసం ఉంటున్న పేద లను, విద్యా సంస్థలను ఖాళీ చేయించేందుకు పలుమార్లు దౌర్జన్యాలు, దాడులకు తెగబడుతున్నారన్నారు. ఆ క్రమంలోనే మిస్సమ్మకు 26బ ఎకరాల 54 సెంట్ల స్థలం 448, 459 సర్వే నెంబర్లలో 1910 సెప్టెంబర్ 22 పట్టా మంజూరు చేసి కేటాయించారన్నారు. కాల క్రమేణా పాత సర్వే నెంబర్లు 2012, 2143, 2677గా మారాయని స్పష్టం చేశారు. అదే భూమిని లండన్ మిషనర్ కార్పోరేషన్ పేరు మీద ఆర్సిపి/ఎస్సి /365/30 -10-1916 ద్వారా ఆ పట్టాను అ ప్పటి జిల్లా అధికారులు మార్పు చేయడం జరిగిందన్నారు. న్యాయ స్థానంలో తుది తీర్పు వెలువడే వరకు మి స్సమ్మకు చెందిన భూముల్లో ఎలాంటి చట్ట విరుద్ధమైన అక్రమ కట్టడాలు జరగకుండా సంబంధిత రెవెన్యూ అధికా రులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఏళ్ల తరబడి నివాసమున్న స్థానిక ప్రజలకు, విద్యా సంస్థలకు రక్షణకల్పించే విధం గా జిల్లా పోలీసు అధికారులను ఆదేశించాలని రామకృష్ణ లేఖలో కోరారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

పి.యాలేరులో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- క్రికెట్‌ను ఒంటిచేతితో ఆడి ప్రేక్షకులను ఆకటుకున్న యువకుడు

టాస్ వేయుటకు చర్చి ఫాదర్‌ను స్వాగతం పలుకుతున్న తెదేపా నాయకులు

ఒంటిచేతితో క్రికెట్ ఆడుతున్న వంశీ

ఆత్మకూరు మే 19 ప్రభాతవార్త

పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరిటాల రవి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన రాప్తాడు నియోజకవర్గ సూపర్ లీగ్ క్రికెట్ పోటీలు శుక్రవారం ఆత్మకూరు మండల పరిధిలోని పి.యాలేరు గ్రామంలో ఘనంగా ప్రారంభించారు.ఈ పోటీలలో మండలం నుంచి 25 టీంలు పోటీ పడతాయని హిందుపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌చౌ దరి,మండల కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా కన్వీనర్ శ్రీనివాసులు, శశాంక్‌బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువత, విద్యార్థులులను ఉత్సహపరచడం కోసం మాజీమంత్రివర్యులు పరిటాల సునీత,పరిటాల శ్రీరాం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం జరుగుతుం దన్నారు.గొరిదిండ్ల,తోపుదుర్తి గ్రామాల మధ్య జరిగే మెదటి మ్యాచ్‌కు పి.యాలేరు క్యాథిలిక్ చర్చ్ ఫాదర్ భాస్కర్ చేతుల మీదగా టాస్‌వేసి మెదటి మ్యాచ్ ప్రారంభించారు.మెదటి రోజు 6 జట్లు పోటీ పడ్డాయి.మెదటి మ్యాచ్ లో గొరిదిండ్ల,తోపుదుర్తి జట్లు తలపడగా తోపుదుర్తి గెలుపొందినది.రెండల మ్యాచ్‌లో ఆత్మకూరు,సింగంల్లి జట్లు మధ్య పోటీ జరుగగా ఆత్మకూరు ఫభీ లెవెన్స్ విజయం సాధించినది.మూడవ మ్యాచ్ ఆత్మకూరు శ్రీధర్ లెవెన్,పి.కొత్తపల్లి తలపడగా ఆత్మకూరు జట్టు 84 పరుగులు చెయ్యగా,పి.కొత్తపల్లి జట్టు కేవలం 79 పరుగులు సాధించగా ఆత్మకూరు శ్రీదర్ లెవెన్ జట్టు విజయం సాధించినది.సింగంపల్లి గ్రామానికి చెందిన వంశీ ఒక చేతితో ఆడి అందరినీ ఆశ్చర్యపరిచాడు.వంశీ విద్యుత్ ప్రమాదంలో ఎడమ చేయి కోల్పోయిన క్రికెట్ మీద ఉన్న ప్రేమ అంగవైకల్యం చిన్నబోయంది.వంశీని పలువురు అభినందించారు.క్రికెట్ టోర్నిమెంట్‌కు వచ్చిన క్రీడాకారులతో పాటు క్రికెట్‌ను చూడటానికి ప్రేక్షకులు కూడా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీనివాసులు,జిల్లా అధికార ప్రతినిధి శశాంక్‌చౌదరి,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరుశురాం,మాజీ కన్వీనర్ వేణుగోపాల్, నాయాబ్రహ్మణ డైరెక్టర్ ఆనంద్,తెలుగు యువత అధ్యక్షులు ఆనంద్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రాజారమేష్,బాలు ఉజ్జినప్ప,గ్రామ కమిటీ ఆధ్యక్షులు బొమ్మయ్య, లోకనాథ్‌రెడ్డి, సాయినాథ్‌రెడ్డి,రవితేజరెడ్డి, ఉమాపతి, టిఎన్‌టియుసి మండల ఆధ్యక్షులు మెకానిక్ మహేష్,చిన్న, అంజి,నరేష్ శ్రీనివాసులు,శీనప్ప,చెన్నప్ప,యాలేరు గ్రామస్థులు పాల్గొన్నారు.

డిఐజిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి, మే 19 ప్రభాతవార్త

అనంతపురం డిఐజి ఆర్.ఎన్. అమ్మిరెడ్డిని శుక్రవారం వైకాపా జిల్లా అధ్య క్షులు శంకర్‌నారాయణలు, కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా నియో జకవర్గంలో లా అండ్ ఆర్డర్‌పై డిఐజితో చర్చిం చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిఐజికి పుష్పగుచ్చం అంద జేస్తున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

నేను విన్నాను.. నేనున్నాను..

- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

పెనుకొండ, మే 19 ప్రభాతవార్త

నేను విన్నాను.. నేనున్నా ను అని పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ ప్రజలకు భరోసా కల్పించారు. శుక్రవారం పెను కొండ మండలం యర్ర మంచిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించా రు. స్థానిక సర్పంచు నాగమూర్తితో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలతో సమస్యలు అడిగి తెలుసు కున్నారు. వైసీపీ పాలన ఎలా ఉందని సంక్షేమ పథకాలన్ని అందు తున్నా యని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమ స్యలను అక్కడికక్కడే పరిష్కరించి ముందు కెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎం పిడిఓ శివశంకరప్ప, జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు, మండల పార్టీ కన్వీనర్ నాగలూరు బాబు, వైస్ ఎంపిపి రామాంజినేయులు, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, పొగాకు రామచంద్ర, శ్రీకాంత్‌రెడ్డి, శ్యామసుందర్‌నాయక్, ఎంపిటిసిలు, వాలెంటీర్లు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాకర్షన పాలన జగనన్నతోనే సాధ్యం - కొత్తకోట

నల్లమాడ,

మే 19 ప్రభాతవార్త,

ప్రజాకర న పాలన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, నేడు వైఎస్ జగనన్నకే సాధ్యమని వైఎస్సార్ సీపీ నేత, సీఈసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి అన్నారు. ఇందు కోసం ముఖ్య మంత్రి నాయక త్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. శుక్రవారం మండలంలోని మస్కవంకపల్లి పంచాయితీలో కుమారుడు చక్రధర్‌రెడ్డితో కలిసి కొత్తకోట సోమశేఖర్‌రెడ్డి పర్యటించారు.

గ్రామస్తులతో కొత్తకోట సోమ శేఖర్‌రెడ్డి, యువనేత చక్రధర్‌రెడ్డి

అవినీతి, వివక్షతకు తావులేకుండా సేవలందించిన వారికే అవార్డుల

- మరింత బాధ్యతగా సేవలు అందించాలి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, మే 19, ప్రభాతవార్త ప్రతినిధి:

అవినీతి, వివక్షతకు తావు లేకుండా సేవలు అందించి వాలంటీర్లను గుర్తించి వాలంటీర్లకు వందనం పేరుతో ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డలను ప్రదానం చేయం జరుగుతోందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విజయవాడ నుండి వరుసగా మూడో యేడాది ప్రారంభించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని పుట్టపర్తి కలెక్టరేట్‌లో వర్చువల్ విధానం ద్వారాజిల్లా కలెక్టర్ పిఅరుణ్‌బాబు, పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఎంపిపి రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సేవా మిత్ర క్రింద 8,263 మంది వాలంటీర్లు ఎంపి కైనట్లు తెలియజేశారు. వారిలో 34 మందికి సేవా వజ్ర క్రింద రూ.30 వేలు, సర్టిఫికెట్, బ్యాడ్జ్, మెడల్ అందించడం జరుగుతుందన్నారు. 193 మందికి సేవారత్న పురస్కారం క్రింద రూ.20 వేల నగదు, సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జి, మెడల్‌తో పాటు అందించడం జరుగుతుందని, మిగిలిన వారికి సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జ్,మెడల్‌తో పాటు రూ.10వేల నగదు బహుమతి అందించనున్నట్లు తెలియజేశారు. పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లా డుతూ, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధనకు వాలంటీర్లు చేస్తున్న సేవలు అభినందనీయమని, ఎంతో గొప్పవన్నారు. వరుసగా మూడో యేడాది వాలంటీర్లకు వందనం పేరుతో ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు ప్రదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అందజేయాలన్నారు. అవినీతి, వివక్షకు తావు లేకుండా పారదర్శకంగా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంలో గ్రామ/వార్డు సచివాలయాలకు, ప్రజలకు మధ్య సంధానకర్తలుగా సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర అవారులను అందించడం జరుగుతోం దన్నారు. అవార్డులు అందుకున్న వాలంటీర్లతో పాటు ప్రతి ఒక్క వాలంటీర్ కూడా మరింత బాధ్యతగా సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఉత్తసేవలు అంది ంచిన వాలంటీర్లకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు అ వార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ కో ఆర్డినేటర్ హిమవాణి, ఆయా శాఖల అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రత్యక్ష ప్రసారం ద్వారా కార్యక్రమాన్ని వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

వాలంటీర్‌ను సత్కరించి అవార్డును అందిస్తున్న దృశ్యం

ప్రజాభిప్రాయం విభిన్నం..!

ఃచందన ప్రజాభిప్రాయ సేకరణలో భిన్న స్వరాలు - ఃఅభివృద్ధి లేదు..ఆదాయం లేదన్న గ్రామస్థులు

తాడిపత్రి, మే 19, ప్రభాతవార్తః యాడికి మండలం చందన గ్రామ సమీపంలో డోలమైట్, బైరటీస్ ఖనిజ తవ్వకాలకు డీఆర్వో గాయత్రి దేవి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో భిన్నస్వరాలు వినిపించాయి. సర్వే నం.728లో 24.88 హెక్టార్లలో డోలమైట్, బైరటీస్ ఖనిజ తవ్వకాలకు పర్యావరణ అనుమతులు కోరుతూ పటాన్ టోపీ ఖాన్ సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవడంతో చందన ఉన్న త పాఠశాల వద్ద ఈ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. స్థానిక తెదేపా నాయకుడు, సర్పంచి కొడుకు రామాంజినేయులు, కిష్టప్ప, మధు, రామ కృష్ణ, ధనుంజయ తదితరులు తమ గ్రామ సమీపంలో గనుల తవ్వకాలకు అనుమతులివ్వడం వల్ల కాలుష్యం, రోడ్లు చిద్రమవడం వంటి సమస్యలు చుట్టుముడుతున్నాయని, ఉన్నత పాఠశాలకు వచ్చే విద్యార్థులు దుము ్మ ధూళితో చా లా అవస్థలు పడుతున్నారని వాపోయారు. రోడ్లు గోతుల మయమై వాహ నాల్లో ప్రయాణిం చాలంటే నరకప్రాయంగా ఉందని గ్రామ స్థులు అధికారుల తో మొరపెట్టుకు న్నారు. పచ్చారుమేకలపల్లి గ్రామ స్థులు, చందనకు చెందిన మరికొందరు పర్యావరణ నిబంధ న లు పాటిస్తూ గనులు తవ్వకుంటే త మకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొనడంతో చందన గ్రామస్థులు కొందరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యక్షంగా సమస్యలు ఎదుర్కొంటోంది తామేనని చందన గ్రామస్థులు పేర్కొన్నారు. ఎన్‌జీవోలు ఎక్కువ మంది మాట్లాడటాన్ని డీఆర్వో ఆక్షేపిం చారు.స్థానిక ప్రజల అభిప్రాయమే తమకు ప్రధాన మని, ఎన్‌జీవోలు ఏమి చెప్పినా అందరిదీ ఒకటే అభిప్రాయమేకదా అని డీఆర్వో పేర్కొనడం గమనార్హం. వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్న గ్రామస్థులతో సమావేశం కంటే ముందే కొందరు పెద్దలు చేసిన రాజీ ప్రయత్నాలు ఫలించ లేదు. మొత్తానికి ఈ ప్రజాభిప్రాయ సేకరణలో భిన్న స్వరాలు వినిపించడం విశేషం. కార్యక్రమంలో పర్యావరణ ఇంజినీరు శంకరరావు, గనుశాఖ ఏడీ నాగయ్య, తహసీల్దార్ అలెగ్జాండర్, ఆర్ఐ ఆనంద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయాన్ని కాదని అనుమతివ్వద్దంటున్న తెదేపా నాయకుడు రామాంజినేయులు

గనులపై వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

గనుల నిర్వహణ లోపాలతో కష్టాలు పడుతున్నామంటున్న చందన యువకుడు

వాలంటీర్ల సేవలు అమోఘం - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్, మే 19 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందచేయడలంలో వాలంటీర్ల సేవలు అమోఘమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆలూరు, వెంకటరెడ్డిపల్లి 1,2, ఊరుచింతల 1,2 సచివాలయాల వాలంటీర్లతో శు క్రవారం సమావే శాన్ని ఏర్పాటు చేసి వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్ యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా వాలంటీర్ల వ్యవస్థ తీసుకువచ్చి అన్ని వర్గాల ప్రజలకు నవరత్న సంక్షే మ పథకాలను అందచేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి అన్ని రకాల తోడ్పాటునందిస్తున్నారన్నారు. వాలంటీర్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంకేమ పథకాలు అందేవిధంగా చూడాలని ఆయన వారికి తెలియ చే శారు. అనంతరం వరుసగా మూడవ ఏడాది ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలం టీర్లకు రాష్ట్ర ప్రభుత్వం అంద చేసిన సేవామిత్ర, సేవరత్న, సేవ వజ్ర అవార్డులను ఎమ్మెల్యే వారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలూరు రామేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్‌కు అవార్డును అందచేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దుద్దుకుంట

కొత్తచెరువు, మే 19, ప్రభాతవార్త

కొత్తచెరువుమండల పరిధిలోని ఇళ్ళ వెంకటంపల్లిగ్రామానికి చెందిన వైకాపా నాయకులు స్టోర్ డీలర్ మైలవరం హనుమంత రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయడి చికిత్స పొందుతూ బుధివారం మృతి చెందిన విషయం విధితమే. ఈ మేరకు స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి శుక్రవారం ఇళ్ళ వెంకటంపల్లి గ్రామానికి విచ్చేసి హనుమంత రెడ్డి భార్య లక్ష్మిదేవి, పిల్లలను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం ద్వారా అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, వైస్ సర్పంచ్ రాంభూపాల్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, మహేష్, వెంకటరా ముడు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతరెడ్డి కుటుంబ సభ్యులను పరా మర్శిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

మాదకద్రవ్యాల వినియోగంతో జీవితాలు నాశనం చేసుకొవద్దు

యువతకు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు పిలుపు

అనంతపురం, మే 19, ప్రభాతవార్త, ప్రతినిధి

గంజాయి డ్రగ్స్, తదితర మాదక ద్రవ్యాలు వినియోగించి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్, తదితర మాదకద్రవ్యాలు వినియోగించే యువతకు జిల్లా ఎస్పీ, స్థానిక డీ అడిక్షన్ సెంటర్ వైద్యులు సంయుక్తంగా స్థానిక పరేడ్ మైదానంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి బంగారు బాటలు వేసుకోవాల్సిం ది పోయి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను బుగ్గిపాలు చేసుకోవద్దని పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్, స్లగ్గింగ్‌తో పాటు వినియోగించడం కూడా నేరమే అవుతుందన్నారు. చట్టపరంగా కూడా కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. బాధిత యువత మారితే తప్పకుండా ప్రత్యామ్నాయ జీవన విధానానికి సహకరిస్తామని చెప్పారు. మాదక